ధర్మన్న

ఒక దట్టమైన అడవి. ఆ అడవి మధ్యభాగంలో పదిగుడిసెలు వేసుకొని. 'దుంపగూడెం' అని పేరుపెట్టుకొని, చాలా కాలంనుంచి కొందరు చెంచులు నివసిస్తున్నారు. వారిలో ధర్మన్న ఒకడు.

ధర్మన్న ధర్మబుద్ధికి, తెలివితేటలకు, యుక్తికి గూడెంలోని వారందరూ మెచ్చుకొని తమ గూడెమునకు పెద్దగా ఎన్నుకొన్నారు. అయినప్పటికీ ధర్మన్న ఇతరుల సహాయము అపేక్షించక తనకష్టార్జితముతోనే జీవిస్తూఉండేవాడు.

కొన్నిదినముల క్రితమే ఆ దేశపు రాజకుమారునికి కాంచన పురం రాజకుమారిని ఇచ్చి వివాహం చేయడానికి నిశ్చయమైంది. కాని, ఆ రెండు రాజకుటుంబాల బాంధవ్యము చుట్టుప్రక్కల రాజులకు కన్ను కుట్టినట్లైంది. అందుచేత వారందఱు ఆ రాజకుమారుడు కుష్ఠురోగి అని ప్రచారం చేయించారు. ఆమాటనమ్మి కాంచనపురం రాజు తన ముద్దులకుమార్తెను ఇవ్వడానికి నిరాకరించాడు.

ధర్మన్నకు ఈవార్త గొప్ప విచారం కలిగించింది. ధర్మన్న ఒకపర్యాయం రాకుమారుని దర్శించి తేనె, సారపప్పు మొదలైన వానిని కానుకగా సమర్పించాడు. అప్పటినుంచీ ధర్మన్నకు అతనిపైన ప్రేమఏర్పడింది. కాంచనపురరాకుమారి అంబాలరాణి అని ప్రఖ్యాతి. ఆమెతో వివాహం నిశ్చయమైనదని విన్నప్పుడు ధర్మన్న ఎంతో ఆనందించాడు.

వానపల్లి వెంకటసుబ్బారెడ్డి

ధర్మన్న దిగులుగా గూడెం చేరుకున్నాడు. రాత్రంతా అతనికి నిద్రపట్టలేదు.

మరునాడు ధర్మన్న రకరకాల పువ్వులు ప్రోగుచేశాడు. తేనె, సారపప్పు సేకరించాడు. పూసలతోటి, రంగు ఈకలతోటి అలంకరించుకొన్నాడు. విల్లంబులు చేతధరించి రాజధానీ నగరమయిన భానుపురికి బయలుదేరాడు. రాచనగరు చేరుకున్నాడు. రాకుమారుని దర్శనం చేసుకున్నాడు. యువరాజును చూడటంతోటే ధర్మన్న దేహం పులకరించింది. చేతులు జోడించి, తెచ్చిన కానుకలు సమర్పించి ఇలా అన్నాడు.

"మా చెంచుదొర ధర్మన్న పంపిన కానుకలివి! దయతో స్వీకరించండి ప్రభూ!"

"మంచిది! ... మరి ఇది మీ నాయకునికి మా బహూకరణ!" అంటూ రాకుమారుడు తన వేలి ముద్దుటుంగరం తీసి బహూకరించబోయాడు.

"మా ధర్మన్నకు ధనాశ లేదు ప్రభూ!"

రాకుమారుడు చిరునవ్వునవ్వి- "ఫరవాలేదు - ఇది మీదొరకు ఇవ్వు!" అన్నాడు.

ధర్మన్న ఒక్కక్షణం ఆలోచించి చటుక్కున ఉంగరాన్ని పుచ్చుకున్నాడు. ఆ ఉంగరాన్ని కన్నులకద్దుకొని భద్రపరచుకొన్నాడు.

ఆతరవాత రెండురోజులకు ధర్మన్న కాంచనపురం చేరుకున్నాడు.

టామ్‌సాయర్ ప్రపంచయాత్ర

టట్లయితే నరకంముందు స్వర్గం ఏపాటి? ఈ జీవితానికి రోడ్‌ద్వీపం ఎలాంటిదో, మరణానంతర జీవితానికి స్వర్గం అలాంటిది," అని.

ఇలా మాట్లాడుకుంటూవుండగా, దూరంగా ఒకచిన్నకొండ కంటబడింది. టామ్ వెంటనే దూరదర్శిని తీసుకునిచూసి సంభ్రమంతో ఇలాఅన్నాడు:

"అదే. అదే. దానికోసమే నేను చూస్తున్నాను. అది నేననుకున్న కొండేఅయితే, పూర్వం ఒకఫకీరు ఒకమనిషిని లోపలికి తీసుకుపోయి నవనిధులను చూపించిన గుహ అక్కడే వుంటుంది. సందేహం లేదు. అదే అయివుండాలి."

నవనిధులనేమాట చెవులబడగానే కళ్లు పెద్దవి చేసి, ఆశ్చర్యంతో, కుతూహలంతో ఆ కొండను చూడసాగాము. టామ్ అరేబియన్ నైట్స్‌లోని కథ చెప్పసాగాడు.

(ఇంకా వుంది)

"రాకుమారికిమా చెంచు నాయకుడు ఈ ముద్దుటుంగరాన్ని కానుకగా పంపించాడు. దయతో స్వీకరించమని విన్నవించండి!" అని మనవిచేస్తూ ధర్మన్న ఉంగరం అంతఃపురంలోకి పంపించాడు.

కొంతసేపటిలో రాజకుమారి పరిచారిక ఒక తెవచ్చింది.

"ఇదుగో ఈ చంద్రహారం! మా రాకుమారి మీ నాయకునికి బహూకరించిన కానుక!" అంటూ ధర్మన్న చేతిలో ఒక హారాన్ని ఉంచింది. ధర్మన్న ఆ హారాన్ని స్వీకరించి బయలు దేరాడు.

ధర్మన్న నరాసరి భానుపురం వచ్చాడు. రాకుమారునికి నమస్కారం చేసి "మా నాయకుడు తమకీ చంద్రహారాన్ని కానుకగా పంపాడు ప్రభూ!" అని తాను తెచ్చిన చంద్రహారాన్ని యువరాజు ముందుంచాడు.

యువరాజు దానిని చూచి మిక్కిలి ఆశ్చర్యపడి ఇలాఅన్నాడు.

"మీ నాయకుని కానుక మాకు అత్యంత సంతోషం కలిగించింది. మీ చెంచునాయకులకు మాకు ఏర్పడిన స్నేహసూచకంగా మేము ఉత్తమాశ్వాలను ఏడింటిని బహూకరిస్తున్నాం"

"చిత్తంప్రభూ!" అన్నాడు ధర్మన్న వినయంగా. మునుపటిలాగే ఈ కానుకకూడా కాంచనపుర రాకుమార్తెకు చేరింది. రాకుమారి ఆశ్చర్యానికి అంతులేదు.

ఆమె జరిగినవిషయం తండ్రికి తెలియజేసింది.

"ఆ ఏడు గుఱ్ఱాలపైన ఏడు మణుగుల వెండిపంపించు" అని రాజు సలహా ఇచ్చాడు. రాకుమారి అలాగే చేసింది.

ధర్మన్న గుఱ్ఱాలపై వెండిపేసుకొని నరాసరి యువరాజుమహాలు చేరుకున్నాడు ఈ వార్తవినడంతోటే రాకుమారుడు అమితంగా ఆశ్చర్యపడ్డాడు. ఏమి చేయాలో తోచక తండ్రి వద్దకు వెళ్ళిజరిగిన దంతా నివేదించాడు.

"నీవీ పర్యాయం ఆ ఏడుగుఱ్ఱాలపైన ఏడుమణుగుల బంగారం వేయించిపంపు" అన్నాడు మహారాజు ఆలోచించి.

తండ్రిగారి ఆజ్ఞానుసారం రాకుమారుడు ఏడుమణుగుల బంగారం ఆయత్తం చేయించి ధర్మన్నతో ఇలా అన్నాడు —

"ఈ బంగారం మా బహూకరణగా మీ నాయకునికి చేర్చు. ఒక పర్యాయం మా దర్శనార్థం రావలసినదిగా మీ దొరకు తెలియచెయ్యి!"

"చిత్తంప్రభూ! వారిప్పుడు ఉదయపర్వతాలవేపు వేటకి వెళ్లారు. పూర్ణిమనాటికి గూడెంచేరుకుంటారు!" అన్నాడు ధర్మన్న యుక్తిగా.

"అలాగా! సరిగా ఆనాడే మేముకూడా వేటకు బయలుదేరవలసియున్నది! మీ గూడెందాపునకు రాగలం!" అన్నాడు చిరునవ్వుతో యువరాజు.

"ధర్మన్న శెలవుతీసికొని బయలుదేరాడు. తననాటకం ఒక మార్గానికి వస్తున్నందుకు ఆనందపరవశుడైనాడు.

మూడవనాటి ప్రాతఃకాలానికి కాంచీనగర రాకుమారి అంతఃపురం ముంగిట ఏడుగుఱ్ఱాలపై ఏడు మణుగుల బంగారంతో ధర్మన్న తయారైనాడు.

రాకుమార్తె ఈ విషయం తండ్రికి తెలియజేసింది. ఆయన మంత్రిని సలహాకోరాడు. మంత్రి ఆలోచించి "ఒకపర్యాయం మన మా గూడెం దర్శించి రావడం అన్ని విధాలా మంచిదనుకుంటాను," అన్నాడు.

రాజు ధర్మన్నను పిలిపించి దుంపగూడెం మార్గంవివరాలు తెలుసుకున్నాడు.

"మేము సరిగా పూర్ణిమనాడు మీ దొరను కలుసుకొంటామని తెలియజేయి" అని రాజుచెప్పాడు. ధర్మన్న రాజుగారి అనుజ్ఞతీసుకొని దుంపగూడెం చేరుకున్నాడు.

* * *

పూర్ణిమ రానేవచ్చింది. ధర్మన్న వేకువజామునలేచి రాజమార్గంవైపునడిచివెళ్లాడు. మార్గమధ్యంలో మట్టికుప్పగా పోసి సమాధిలాగా తయారుచేశాడు. ఒక శిలాఫలకాన్ని ఉంచి సున్నపురాయితో దానిపై ఇలావ్రాశాడు.

"పతంగ సామ్రాజ్య, కాంచీనగర రాజవంశములకు మంగళప్రదమగు బాంధవ్యమే ధర్మన్న ఆత్మకుశాంతి చేకూర్చగలదు."

తరువాత ధర్మన్న దాపునదాగి కూర్చున్నాడు.

చెప్పినప్రకారం కాంచీనగరపు రాజు, మంత్రి వచ్చారు. మార్గ



★ ధర్మన్న ★

మధ్యంలో నున్న ఆ సమాధివద్ద నిలువబడిపోయారు.

ఇద్దరూ ఆశిలాఫలకం మీద వ్రాసిఉన్న వాక్యాన్ని చదివారు.

"ఈ సమాధి మనధర్మన్నదే - ఇదంతా ఏదో చాలవిచిత్రంగా ఉందే!" అన్నాడురాజు.

"అవును ప్రభూ! ఈతనికోరిక గూడా చాలవిచిత్రంగా ఉన్నది!" అన్నాడుమంత్రి.

ఇంతలో అశ్వారూఢులైన ఇద్దరు యువకులు అక్కడకు వచ్చారు. వారుగూడా అక్కడఆగి సమాధిచూశారు.

"మీ రెవరో తెలుసుకో వచ్చునా?" అని ప్రశ్నించాడు మంత్రి.

"ఇతడు పతంగ సామ్రాజ్యపు యువరాజు. తమరెవరో తెలియజేస్తే సంతోషిస్తాం!" అన్నాడు ఆయువకుడు.

"అలాగా!" అన్నాడు అప్రయత్నంగా రాజు. ఆశ్చర్యంతో రాకుమారుని నఖశిఖపర్యంతం చూచాడు.

"వీరు కాంచీ పురాధీశులు!" అని చెప్పాడుమంత్రి.

అందరి ముఖాలలో ఆనందాశ్చర్యాలు వెల్లివిరిశాయి.

యువరాజు కాంచీనగరపు రాజును తమ నగరుకు ఆహ్వానించాడు.

అందఱూకలసి ధర్మన్న గురించి చెప్పుకుంటూ ఇంతటి ఆప్తుడైన ధర్మన్న అకాలమరణానికి విచారము ప్రకటిస్తూ రాచనగరు మార్గంపట్టేరు.

ఇదంతా గమనిస్తున్న ధర్మన్న వారుదాటిపోయిన తర్వాత, విప్పారిన మోముతో గూడెంవైపునడిచాడు. ధర్మన్నగుండె తేలికపడింది.

రాకుమారునికి, అందాలరాణికి వివాహం జరిగిననాడు ధర్మన్న, ఆజ్ఞానుసారం దుంపగూడెంలో గూడా ఆనందోత్సవాలను జరుపుకున్నారు. ★

రు. 59,525

(గత యేడుపోటీల్లో పంచబడినవి)

స్వంత అడ్రెసుగల పోస్టు కవరు పంపినచో 7 వ పోటీలో బహుమతిపొందిన వారి వివరములు పోటీదార్లకు పంపబడును.

పోటి నెం. 9 తప్పకుండ గెలవండి తంతి; "NEWERA"

గ్యారంటీ బహుమతులు:—

ప్రతి ఆల్ కరెక్టుకు రు. 2500/-; ప్రతిమొదటి రెండు అడ్డు వరుసలు కరెక్టుగానున్న రు. 500/-; ప్రతి ఒక అడ్డు వరుస కరెక్టుగా నున్న రు 50/-; ప్రతి మొదటి అడ్డు నెంబర్లలో రెండు నెంబర్లు కరెక్టుగా నున్న రు. 5/- మొదటి నెంబరు కరెక్టుగా నున్న రు. 1/- (ప్రైజ్ ఓచర్) 16 ఎంట్రీలు పంపిన ప్రతి ఒక్కరికి రు1/- (ప్రైజ్ ఓచరు యివ్వబడును. ఇవిగాక రు. 200/- రు. 100/- ఎక్కువ సంఖ్య యెంట్రీలు ఒక పేరు క్రింద పంపినవారికి బహుమతులుగా యివ్వబడును.



(2) నుండి (17) వరకుగల అంకెలు యీ గళ్ళలో వేసి నిలువుగా, అడ్డముగా అయిమూలగా యెటుకూడినా అన్ని ప్రక్కలనుండి మొత్తం (38) వచ్చేట్లు వేయాలి. ఒక అంకెఒకమారే వాడాలి.

ఇండియాలో ఆఖరు పోస్టింగు తేది 3-3-55 | ఫలితము
విదేశాలలోఆఖరుపోస్టింగ్ (ఎర్ మెయిల్) 26-2-55 | 12-3-55

ప్రవేశ రుసుము: ఒక ఎంట్రికి రు. 1/- (1 షి. 6 పె) బాలురుఎంట్రీలకు రు. 3/- (4 షి. 6 పె) పదహారు ఎంట్రీలకు రు 10/- (15 షి. 6 పె) పంపవలెను.

నిబంధనలు: నిర్ణయించిన ఫీజుతో కూడా సాదా కాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. మనియార్డరురసీదు, లేక క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేక బ్యాంకు డ్రాఫ్టు ఎంట్రీల వెంట ఫీజుగా పంపవలెను. (విదేశాలనుండి పంపు ఎంట్రీలవెంట M. O.లు బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లేపంపవలెను.) మీ అడ్రసు పేరు స్పష్టముగా మనియార్డరు కూపనుమీద వ్రాయాలి. సొల్యూషనుకు ఇంగ్లీషు అంకెలే వాడాలి. మీరట్ కంటోన్మెంటులోని పంజాబ్ నేషనల్ బ్యాంకు లిమిటెడ్‌లో డిపాజిట్ చేయబడియున్న సొల్యూషన్‌తో గాని లేక దాని వరుసలతో గాని సరి పోలియున్నవే కరెక్టు సొల్యూషనులనియు లేక కరెక్టువరుసలనియు అంగీకరింపబడును. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయాలి. ఎంట్రీలతో కూడా స్వంత అడ్రసుగల 0.2-0 పోస్టు స్టాంపు వేసిన కవరు పంపినచో ఫలితములు ప్రకటింపబడిన వారం రోజుల్లోగా ఫలితము, బహుమతులు గెలిచినవారి పట్టీ పంపబడును. ప్రమోటర్ తీర్మానము ఆఖరు, న్యాయబద్ధమైనది. మా పోటీలో పాల్గొనుటకు యిది అతి ముఖ్య షరతు.

నెం. 7 పోటీ ఫలితం.

34

6	2	15	11
3	16	1	14
12	9	8	5
13	7	10	4

మ్యా ఈరా కాంపెటిషన్సువారు 14.12.54నసిలకవరులోవేసి వుంచి నేడు మాయెదుటతెరచిన వారి నెం 7 పోటీకి పైన వివరించినది సరియైనది. పై పోటీకి కాపీయొకటి మా బ్యాంకులో వుంచబడి యున్నదనియు మేము దృఢపర్చుచున్నాము.

పంజాబ్ నేషనల్ బ్యాంకు లిమిటెడ్‌కు గాను
ఎం. సి. గ్రోవర్
మేనేజరు-మీరట్ కంటాన్‌మెంటు.
13-1-55

మీ ఎంట్రీలు పంపవలసిన అడ్రసు:

NEW ERA COMPETITIONS (No. 9)

P. B. 15, The Mall, (421) MEERUT (INDIA..)